పలు శుభకార్యాలలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర-పద్మనాభం: మండలంలోని ఆదివారం పలు శుభకార్యాలలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. కనామాం గ్రామంలో చందవరపు కుమార్ కుమార్తె ఆఫ్ సారీ ఫంక్షన్లు శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు పాల్గొని చిరంజీవికు శుభాకాంక్షలు అందజేశారు. అలాగే కర్లవాడ పెద్దిపాలెం గ్రామాల్లో జరిగిన శుభకార్యాలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు బి ఆర్ బి నాయుడు, పోతిన గోవిందరావు ,బంకు రాజు, మజ్జి రమేష్ నాయుడు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవింద రాజ స్వామిని మండపంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమ నీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా స్వామివారి నేత్ర పర్వముగా నిత్యకల్యాణం జరిగింది. స్వామివారిని విశ్రాంత సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి వెంకట రెడ్డి దర్శించుకున్నారు.

మార్చి 8 వరకు జీవీఎంసి లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎన్నిక నిర్వహణ కోసం భారత ఎన్నికల కమిషన్ తేదీ: 29.01.2025న షెడ్యూల్ను ప్రకటించినదని, సదరు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి తేది: 29.01.2025 నుండి 08.03.2025 వరకు అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం" 2025 మార్చి 8వ తేదీ వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో తాత్కాలికంగా రద్దు చేయడమైనదని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున సదరు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అనగా తేది: 08.03.2025 వరకు ప్రతి సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నందు, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించబడదని, ఈ విషయమును ప్రజలు, అధికారులకు సమాచారం నిమిత్తం తెలియ జేయడమైనదని అదనపు కమిషనర్ తెలిపారు.

తాటితూరు జడ్పీహెచ్ హైస్కూల్లో వేడుకగా వసంత పంచమి

విశాలాంధ్ర-తగరపువలస: వసంత పంచమి సందర్భంగా తాటి తూరు జడ్పీహెచ్ హైస్కూల్లో శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి పూలమాల అలంకరణ పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బుడుమూరు సోమేశ్వరరావు స్కూలు ఉపాధ్యాయులు శ్రీనివాస రావు సూర్యనారాయణ, చిల్ల ప్రకాసు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ మరిడిమాంబను దర్శించుకున్న బండారు

విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 95 వ వార్డు పురుషోత్తపురం గ్రామంలో గల శ్రీ మరిడితల్లి అమ్మవారి తీర్థ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ, అన్న సంతర్పణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీను, పురుషోత్తపురం టిడిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీను యాదవ్, వార్డు అధ్యక్షులు గంటల దివాకర్, దాట్ల మధు, లక్ష్మీ గోవింద్ పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కేంద్ర బడ్జెట్ పై సిపిఐ సమీక్ష

విశాలాంధ్ర-తగరపువలస : తగరపువలస సిపిఐ ఆఫీస్ నుండి భీమిలి ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు కేంద్ర బడ్జెట్ మీద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ పదేళ్ల బడ్జెట్లో నిధులు కేటాయించలేని పరిస్థితి ఉంది కానీ ఈ బడ్జెట్లో పూర్తిస్థాయి నిధులు సమకూర్చలేక పోయినది చాలా తక్కువ నిధులు కేటాయించిందని అభిప్రాయపడ్డారు సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు మాట్లాడుతూ ఈ బడ్జెట్లో కార్మికులకు కష్టజీవులకు ఒరిగేది ఏమీ లేదని ఇదే పూర్తిస్థాయి కార్పొరేటర్ బడ్జెట్ గా అభివర్ణించారు ధరలు తగ్గే బడ్జెట్ గా కనిపించడం లేదని తెలియజేసినారు మరి అలాగే స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు వాగ్దానం చేసినారు బడ్జెట్లో ఈ విషయాన్ని ప్రస్తావించకపోవడంతో నిధులు కేటాయించుకోవడం పోలవరం ప్రాజెక్టుకి అలాగే అలాగే అరకొర నిధులు రైల్వే జోన్ గురించి ఊసే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్ గురించి గానీ పోలవరం ప్రాజెక్టు గురించి గానీ ఎక్కువ నిధులు కేటాయించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సిపిఐ ఏరియా కౌన్సిల్ సభ్యులు నువ్వుల ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇళ్ల పట్టాలు వితంతు పెన్షన్లు వికలాంగు పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు కిడ్నీ వ్యాధులు కి ఆల్ ఫ్రెండ్స్ అందరికీ వెంటనే దరఖాస్తులు కోరవలసిందిగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం మరి అలాగే ప్రజా సమస్యలన్నిటినీ పరిష్కారం చేయవలసిందిగా ఈ కోటను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని చెప్పారు. సచివాలయంలో కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డులు కుటుంబం నుండి వేరుపడిన వారికి రేషన్ కార్డులు అలాగే చేర్పులు మార్పులు మ్యాపింగ్లు నిరంతరంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

కనకరాజు చేసిన సేవలు మరువరానివి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92 వార్డు ,వెంకటాపురం ఎస్సీ బీసీ కాలనీ లో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నందవరపు సోములు ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ నాయకుడు కంపర కనకరాజుకి ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు తనయుడు మౌర్య సింహ ప్రసంగిస్తూ" సీనియర్ కార్యకర్తలను, నాయకులను తెలుగుదేశం పార్టీ గౌరవిస్తుందని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీలో పార్టీ ప్రారంభం నుండి ఉంటూ బూత్ నాయకుడు మొదలుకొని జిల్లా టి. ఎన్. టి. యు. సి. కార్యదర్శిగా పార్టీకి సేవలందించుటలో కంపర కనకరాజు కృషి మరువ రానిదని, అలాగే నేవల్ డాక్ యార్డ్ ట్రేడ్ యూనియన్ నాయకుడిగా 30 సంవత్సరాలు కార్మికులకు సేవలు అందించి ఎంతో పేరు తెచ్చుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమమునకు అధ్యక్షత వహించిన నందవరపు సోములు ప్రసంగిస్తూ ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను లబ్ధిదారులకు చేకూర్చుటలో కనకరాజు ఎంతో కృషి చేశారని అన్నారు. వార్డు టిడిపి కార్యదర్శి కంపర ఆనంద్ ప్రసంగిస్తూ కంపర కనకరాజు పార్టీకే కాదు స్వచ్ఛందంగా వృద్ధులకు దివ్యాంగులకు పేదలకు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బియ్యం పంపిణీ ,చీరలు, దుప్పట్లు తో పాటు వృద్ధులకు విద్యార్థులకు పాలు, పండ్లు, రొట్టెలు తదితరవి పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం కళా సేవా పీఠం మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు, గౌరవ సలహాదారుడు మిద్ది అప్పారావు, టి. రామచంద్రరావు, అల్లు నారాయణరావు, కట్ట పెంటయ్య, కంపర రాజ్యలక్ష్మి, వి. జగదీష్ చంద్రశేఖర్ తో పాటు మహిళా నాయకులు, డ్వాక్రా గ్రూప్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

భూపాల వర్మ జీవితం ఎంతో మందికి మార్గదర్శకం

జగద్గురు పీఠం ప్రతినిధి కృష్ణ చైతన్య వర్మ

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) కార్యనిర్వాహక సభ్యుడు ఉప్పలపాటి చిట్టి భూపాల వర్మ(73) కృష్ణనగర్లో స్వగృహంలో అనారోగ్యకారణంగా తనువు చాలించారు. మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య అడుగుజాడలలో జీవిత ప్రయాణం సాగించిన వర్మ జగద్గురుపీఠం ద్వారా నాలుగు దశాబ్దాలపాటు నిరాడంబరంగా సేవల నందించిన ధన్యజీవి, ఎంతోమంది కి స్ఫూర్తిప్రదాత, అర్జున్ సెక్యూరిటీస్ అనే సంస్థను నెలకొల్పి వేలాది మందికి ఆయన జీవనోపాధిని కల్పించారని పీఠం ప్రతినిధి కృష్ణ చైతన్య వర్మ అన్నారు. మురళీనగర్లో వున్న బాలభాను విద్యాలయంలో గౌరవ కోశాధికారిగా విశిష్ట సేవలను అందించారన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత్వంలో టెక్కలి గ్రామం లో కామధేను గోశాలను వర్మ నెలకొల్పి, 40 గోవుల సంరక్షణ బాధ్యతలను ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వర్తించారని చెప్పారు. జగద్గురుపీఠం నిర్వహించే గురుపూజా ఉత్సవాలలో వర్మ చేపట్టిన బాధ్యతలను ఎంతో చక్కగా బాధ్యతాయుతంగా నిర్వహించేవారు. నిరంతరం సేవా దృక్పదం, అలుపెరుగని పోరాటం, ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానని అండగా నిలిచే ఆయన నైజం అసామాన్యమైనదని చెప్పక తప్పదు. కుటుంబ సభ్యులు, బందుమిత్రులనే కాదు తన చుట్టూ ఉన్న సంస్థల్లో పనిచేసే వారిని, స్నేహితులను ఆదుకునేవారన్నారు. దానగుణంలో ఆయన్ను మించినవారు లేరంటే అతిశయోక్తి కాదు.అతి సామాన్య జీవితాన్ని అనుభవించిన అసామాన్యుడు. ఎందరో మహానుభావులు అందులో ఒకరు మన వర్మ .మాటలవరకే కాకుండా చేతుల్లో చూపించి తనను మించిన వారు లేరని నిరూపించారు. ఎందరికో ఆయన దైవసమానులు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన జీవితం అనేకమందికి మార్గదర్శకం. ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు.

ఒడిస్సాకు బయలెల్లిన సింహాద్రి నాథుడు



విశాలాంధ్ర-గోపాలపట్నం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ధర్మ ప్రచారం లో భాగంగా శ్రీ లక్ష్మీకాంత్ నాయక్ దానుడు ధర్మశాల వారు కోరినందున శ్రీ స్వామి వారి కళ్యాణం వివిధ ప్రదేశములు అనగా పట్టుపురం, పద్మనాభ పురం, విష్ణుచక్ర పురం, హండి ఘర్, ధికిడి నందు తేది 02-02-2025 నుండి తేది 06-02-2025 వరకు ఐదు రోజులు పాటు శ్రీ నృసింహం హోమం, శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహిం చుటకు తేదీ 02-02-2025న సుమారు మధ్యాహ్నం 1:00 గంటకు శ్రీ స్వామి వారి రథంను కార్యనిర్వహణ అధికారి వి త్రినాథ రావు, ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనంద కుమార్ పూజలుచేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు జివిఎస్కె ప్రసాద్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్ ద్వారా అభివృద్ధి వ్యూహాన్ని మార్చిన కేంద్రం

పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

విశాలాంధ్ర-పెందుర్తి: నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా అభివృద్ధికి సంబంధించిన వ్యూహాన్ని కేంద్రం మార్చిందని, ఇది దేశ సమగ్ర అభివృద్ధికి శుభసూచకమని లినూతన బడ్జెట్ పై హర్షం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకట్రావు అభిప్రాపద్దారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పెట్టుబడి వ్యయంపైనే బడ్జెట్ ఎక్కువగా ఆధారపడి ఉండేదని, ఈ బడ్జెట్ లో ప్రభుత్వప్రవేట్ పెట్టబడులు,ఎగుమతులు, వినియోగంపై కేంద్రం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ నాలుగు అంశాలపై కేంద్రీకరించేలాగా వ్యూహం మార్చుకోవడం మంచిదేనని, ఆదాయపు పన్ను స్లాబులను మార్చడం, ఎగుమతులు,పెంచడానికి చర్యలు తీసుకోవడం లాంటివి బడ్జెట్ లో ప్రత్యేక అంశాలుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వ్యూహం మార్చడం వల్ల వినియోగం పెరుగుతుంది, ఫలితంగా ఉత్పత్తి పెంచాల్సి రావడం,ఉద్యోగ అవకాశాలు పెరగడం జరుగుతుంది.ఈ వ్యూహాన్ని మార్చాలని చాలా కాలం నుంచి వివిధ మేధావి వర్గాల నుంచి వచ్చిన విన్నపాలు ఈసారి అమలు చేసింది.1991,2004 వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తరహాలో నేడు ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికి మద్దతుదిస్తోంది.ఇది పూర్తిగా మధ్యతరగతి బడ్జెట్.చిన్న, పారిశ్రామికవేత్తలకు ఈ బడ్జెట్ ఆర్థిక మద్దతుదిస్తోంది.దేశ ఆర్థికవృద్ధికి, అభివృద్ధికి దోహదపడే బడ్జెట్.మహిళలు, రైతులు,యువతకు ఎంతో ఉపయోగపడే బడ్జెట్.ఆర్థిక మంత్రికి దేశ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు అన్నారు.

అవంతిలో ఘనంగా 'ప్రగ్యాన్ 2కె25' పేరుతో మోడల్ పాలీసెట్ నమూనా పరీక్ష

విశాలాంధ్ర-తగరపువలస: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ (అటానమస్)-పోలిటెక్నిక్ కళాశాలలో అవంతిలో ఘనంగా " ప్రగ్యాన్ 2కె25 " పేరుతో మోడల్ పాలీసెట్ నమూనా పరీక్షను ఆదివారము నాడు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 10,000 రూపాయలు నగదును, రెండవ బహుమతిగా 7,000 రూపాయలు నగదును మరియు మూడవ బహుమతిగా 3,500 రూపాయలు నగదును మరియు ప్రశంసా పత్రమును అందచేసినారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, పాలిటెక్నిక్ విద్యార్థులు తయారు చేసిన సుమారు 50 సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సిహెచ్. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, భీమునిపట్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాలు అనేవి సాంకేతిక రంగంలో పుష్కలంగా ఉన్నాయని, పాలిటెక్నిక్ కోర్స్ చదవడం వల్ల మీరు జీవితంలో తొందరగా ఉద్యోగముసాధించవచ్చునని, పాలిటెక్నిక్ కోర్స్ చదవడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా పొంది ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఎక్కువగా అవకాశాలు కలవు అని ఇటువంటి పాలీ సెట్ నమూనా ఈ పరీక్షలు మీకు చాలా ఉపయోగకరం అని కూడా పిలుపునిచ్చారు. మరో అతిధిగా కె. కమలాకర్ రెడ్డి, హెచ్.ఆర్ హెడ్ అండ్ ఎడ్మిన్, ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, పైడిభీమవరం, శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫార్మసీ రంగములో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్విని చేసుకోవాలని సూచించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన అధ్యాపకులు మాట్లాడుతూ మీ యొక్క జీవిత లక్ష్యమును ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికి ఇటువంటి పాలీసెట్ నమూనా ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగాల పరిజ్ఞానం కూడా కీలకం. విద్యార్థులకు ఈ పాలీసెట్ నమూనా పరీక్ష వల్ల సాంకేతిక విద్యపైన ఆసక్తిని, అభిరుచి కలిగిస్తున్నాయని అభిప్రాయము వ్యక్తము చేసినారు. అవంతి కళాశాలలో చక్కని వాతావరణము, విశాలమైన తరగతి గదులు, నైపుణ్యత కలిగిన బోధనా సిబ్బంది, అత్యుత్తమ పరికరాలు కలిగిన ప్రయోగశాలలు, సువిశాలమైన క్రీడా మైదానం, గ్రంథాలయములో పాఠ్య పుస్తకములతో పాటు అనేక రకాల పోటీలకు పరీక్షలకు సంభించిన పుస్తకములు, మరియు క్రమశిక్షణ కూడి వసతి సౌకర్యములు కలిగి ఉన్నాయని విద్యార్థులకు ఉపదేశించారు ఈ మోడల్ పాలీ సెట్ నమూనా పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అందించారు. పాలీ సెట్ నమూనా పరీక్షలో వివిధ పాఠశాలలు నుండి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు అవంతి కళాశాల యజమాన్యమును అభినందించారు ప్రిన్సిపాల్ డా. బి.మురళీకృష్ణ డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీష్, శేష, ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించి జ్ఞాపకాలను అందజేశారు. అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-ఆనందపురం: అనందపురం మండలం లో వెల్లంకి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ అధ్యక్షతన మండల సమావేశంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికసిత భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ నాయకత్వం లో భారతదేశ అభివృద్ధికి బాటలు వేసే విధంగా బడ్జెట్ ఉందనే తెలియజేశారు.ఈ బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టుకి 31 వేల కోట్లు నిధులు కేటాయించిందని, ఆంధ్రప్రదేశ్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బిజేపి పార్టీకి కార్యకర్తల పునాదినికార్యకర్తలు అందరూ కష్టపడి పని చేస్తే,బిజెపిలో కార్యకర్త నుంచి లీడర్ గా తయారు చేసిన భారతీయ జనతా పార్టీ అని, ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి కార్యకర్తలు మన ఆనంద పురం మండలంలో ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అనందపురం మండల మాజీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,బిజెపి నాయకులు బోర శ్రీను,మాదబత్తుల బుజ్జి,బంక సీతం నాయుడు అద్దూరు సురేష్, డి.పి.జె.ఎస్.వెంకట రత్నం పిల్లా సూర్యనారాయణ, డి.సుధాకర్ వర్మ, మల్లారపుకృష్ణ సీపనసరిత అద్దూరు ఆనంద్,నిమ్మకాయల అప్పల రాజు,పండా సంతోష్, చింతలపూడి శ్రీనివాసరావు ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పురుషోత్తపురం శ్రీ మరిడిమాంబ తీర్థం

విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం నియర్ మరిడిమాంబ కోలనీలో కొలువైయున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి బారులు తీరారు. గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు,ఏపీ ఆయిల్స్ సీడ్స్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి, బిజెపి నేత,స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు, 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావుపాల్గొని అమ్మవారికి విశేష పూజలు జరిపించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. కార్యక్రమంలో టిడిపి యువ నేత గండి వంశీ దీప్, గ్రామ పెద్దలు చీర అప్పలరాజు, పిల్లల అప్పలనాయుడు, పిల్లల శ్రీనివాసరావు, కోరాడ చందు యాదవ్, అబోతు శ్రీను, యలమంచిలి శ్రీను, ఉరివిటి లక్కీ గోవింద్, చీర రాజు,కోలనీ ప్రతినిధులు విజయేంద్ర కృష్ణ, రమణమూర్తి, సత్యనారాయణ, ప్రభూజీ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-అనందపురం: మండలంలో సొంట్యము జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. వివరాలివి. అనకాపల్లి నుండి మధురవాడ ద్విచక్ర వాహనంపై వెళుతున్న బయ్యవరపు నూతన్ కుమార్(23) ఆదివారం తెల్లవారుజామున సొంటియం హైవే వద్ద ప్రమాదానికి గురై అక్కడికి అక్కడే మృతి చెందాడు. తండ్రి శంకర్ రావు, తల్లి లోకేశ్వరి, సోదరి దీప్తి, ఉన్నారు మృతుడికి ఇంకా వివాహం కాలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆనందపురం పోలీసులు బాడీని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి పంపించినట్లు తెలిపారు. కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.